ఢిల్లీకి చేరుకున్న లగచర్ల బాధితులు

ప్రజాశక్తి - హైదరాబాదవ్ బ్యూరో

లగచర్ల ఫార్మా బాధిత కుటుంబ సభ్యులు ఆదివారం ఢిల్లీకి చేరుకున్నారు. ఫార్మా కంపెనీ భూ సేకరణ కోసం లగచర్లకు వెళ్లిన అధికారులపై జరిగిన దాడులు, ఆ తర్వాత పోలీసుల అరెస్టుల నేపథ్యంలో బాధిత రైతు కుటుంబాలు దేశ రాజధాని బాటపట్టాయి. బీఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి సోమవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలిసి రాష్ట్ర ప్రభుత్వంతోపాటు పోలీసులపై ఫిర్యాదు చేయనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు బాధిత రైతులు శనివారం ఫిర్యాదు చేసిన విషయం విదితమే.

ప్రజా వ్యతిరేక విధానాల పై రాజీ లేని పోరు

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల మూలంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతున్నదని, ప్రజలు స్వచ్ఛందంగా ప్రజా పోరాటాలకు వచ్చే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో సిపిఎం ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. బూర్జువా పార్టీలను నిలదీసేలా రోడ్ల మీద కొచ్చే ప్రజలకు ఎర్రజెండా నాయకత్వం వహించాలని తెలిపారు. సిపిఎం మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభ రెండవ రోజు ఆదివారం మహబూబాబాద్‌లోని బిషప్ హాజరయ్య ఫంక్షన్ హాల్‌లోని వై వెంకటయ్య ప్రాంగణంలో నిర్వహించగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్యతో కలిసి నాగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్.. ఎన్నికల్లో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాయని, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు దేశం అప్పు రూ.55వేల కోట్లు ఉండగా 11 ఏండ్ల నరేంద్ర మోడీ పాలనలో రూ.1,10,000 కోట్ల అప్పు చేశారని విమర్శించారు. అలాగే ఆకలి, దారిద్ర్యం, పేదరికం, నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రజల ఆగ్రహం నిరసన బయటికి రావడానికి ఇంకా ఎంతో సమయం పట్టదని అన్నారు. శ్రీలంకలో గత పాలకుల విధానాల వల్ల ప్రజల్లో ఆగ్రహం వెల్లువెత్తి.. రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టారని తెలిపారు. వారికి ఎర్రజెండా అండగా నిలిచి ముందుండి పోరాడిందని తెలిపారు. దాంతో ప్రత్యామ్నాయంగా ఎర్రజెండాకు అధికారం కట్టబెట్టారని అన్నారు. ఆ స్ఫూర్తితో గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగం, వ్యవసాయ కార్మికులు, కూలీల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లాలో 67000 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని, అవన్నీ అన్యాక్రాంతం అయ్యాయని చెప్పారు. భూ పోరాటాలు నిర్వహించి పేదలకు భూములు పంచాలని పిలుపునిచ్చారు.

జిల్లా మహాసభలో మాట్లాడుతున్న నాగయ్య

ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండానే : వీరయ్య

సమస్యలపై ప్రజలను సమీకరించి పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. భవిష్యత్తు ఎర్రజెండాదేనని జగమెరిగిన సత్యమని, దాన్ని నిజం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని తెలిపారు. జనం అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని, ప్రభుత్వాలపై ప్రజలో అసహనం పెరుగుతోందని అన్నారు. ఇప్పటికే ప్రజలు రోడ్లపైకొస్తున్నారని, వారి పోరాటాలకు ఎర్రజెండా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ఇటీవల హైదరాబాద్‌లో ఆటో కార్మికుల 15 సంఘాలు జెఎసిగా ఏర్పడి పోరాటం చేస్తే.. బిఆర్ఎస్ నాయకులు కెటిఆర్ వచ్చి కార్మిక పోరాటాన్ని కబ్జా చేసారని విమర్శించారు. అశోక్‌నగర్‌లో నిరుద్యోగులు రోడ్లపైకి వచ్చి పోరాడితే కేంద్ర మంత్రి బండి సంజయ్ తానే పోరాటం చేసినట్టు ప్రజలను నమ్మిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బూర్జువా పార్టీల నాయకులతో ప్రజా సమస్యలు పరిష్కారం కావని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యను ప్రధాన సమస్యగా గుర్తించి ప్రజా పోరాటాలు చేపట్టాలన్నారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టి వెంకన్న, గునిగంటి రాజన్న, సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, అల్వాల వీరయ్య, కందునూరి శ్రీనివాస్, కుంట ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శిగా సాదుల శ్రీనివాస్

డోర్నకల్‌లో నిర్వహించిన మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభల ముగింపు సభలో 25 మందితో సిపిఎం మహబూబాబాద్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా సాదుల శ్రీనివాస్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా శెట్టి వెంకన్న, గునిగంటి రాజన్న, సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, అల్వాల వీరయ్య, కందునూరి శ్రీనివాస్, కుంట ఉపేందర్‌ను ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా మండ రాజన్న, సమ్మెట రాజమౌళి, బొమ్మన అశోక్, ఎస్ఎం రెడ్డి, గాడిపెల్లి ప్రమీల, కందునూరి కవిత, దుడ్డేల రామ్మూర్తి, మార్తినేని పాపారావు, భూక్య హరి, బొల్లం అశోక్, మల్లేడి కోటయ్య, బానోతు సీతారాంనాయక్, గునిగంటి మోహన్, అల్లి శ్రీనివాస్ రెడ్డి, అలువాల సత్యవతి, ఎండీ యాకూబ్‌ను ఎన్నుకున్నారు.

భూ సేకరణపై రాహుల్ పోరాటం బూటకం : కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న భూ పోరాటం బూటకమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. "దేశవ్యాప్తంగా భూసేకరణపై మీ రణగర్జన.. తెలంగాణలో భూసేకరణను ఎందుకు అడ్డుకోలేకపోయింది? కొడంగల్ రైతుల కన్నీటికి ఎందుకు కారణభూతమైంది? అదానీ -అంబానీల పై మీ జంగ్.. రామన్నపేటలో అదానీ ఫ్యాక్టరీకి ద్వారాలు ఎందుకు తెరిచింది? తెలంగాణ కాంగ్రెస్ పాలిత రాష్ట్రమే కదా! ఎందుకు అభ్యంతరం చెప్పలేదు" అని కెటిఆర్ నిలదీశారు.

మామునూరు ఎయిర్‌పోర్టు భూసేకరణకు రూ.205 కోట్లు

- జిఓ విడుదల చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి - హైదరాబాదవ్ బ్యూరో

మామునూరు ఎయిర్‌పోర్టును పునరుద్ధరించడానికి అవసరమైన 253 ఎకరాల భూమిని సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు డిపిఆర్ సిద్ధం చేయాలని ఆర్అండ్‌బి శాఖను ఆదేశిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. దాంతో మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ముందడుగు పడింది. ఇటీవల విమానాశ్రయం పునరుద్ధరణకు అవసరమైన 253 ఎకరాలను సేకరించడానికి మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ గుంటూరుపల్లి గ్రామంలో గుంటూరుపల్లి, గాడిపల్లి, నక్కలపల్లి గ్రామ రైతులతో సమావేశాన్ని నిర్వహించిన విషయం విదితమే. కాగా, ఇప్పటివరకు మామునూరు ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ సాధ్యమవుతుందో లేదోనన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం పట్ల ఉమ్మడి వరంగల్‌లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది.

మూడు గ్రామాల్లో 253 ఎకరాలు

మామునూరు విమానాశ్రయానికి 950 ఎకరాల భూమి అవసరముండగా, ప్రస్తుతం 693 ఎకరాల భూమి ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) ఆధీనంలో ఉంది.. మరో 253 ఎకరాల భూమి అవసరముండగా, ఖిలావరంగల్ మండలంలోని గుంటూరుపల్లి, గాడిపల్లి, నక్కలపల్లి గ్రామాల్లో ఈ భూమిని సేకరించనున్నారు. నక్కలపల్లిలో 43 ఎకరాలు, సంగెం మండలంలోని గుంటూరుపల్లిలో 185 ఎకరాలు, గాడిపల్లిలో 25 ఎకరాలను రైతులు కోల్పోతున్నారు. గాడిపల్లి గ్రామంలో 12 ఇండ్లు, ఒక చెరువు కూడా భూ సేకరణలో పోనుంది. వంద ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ చెరువును ప్రత్యామ్నాయంగా మరో స్థలంలో నిర్మించడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అంగీకరించారు. చెరువు కింద ఉన్న 100 ఎకరాల ఆయకట్టులో 25 ఎకరాల ఆయకట్టును రైతులు విమానాశ్రయం కింద కోల్పోతున్నారు.

ర్యాగింగ్ బాధ్యులపై చర్యలు

- ఖమ్మం ఘటనపై మంత్రి దామోదర రాజనర్సింహ ఆగ్రహం

ప్రజాశక్తి - హైదరాబాదవ్ బ్యూరో

ర్యాగింగ్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఖమ్మం ర్యాగింగ్ ఘటనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్యాగింగ్ పేరిట భవిష్యత్ పాడుచేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. మెడికల్ కాలేజీల్లో ర్యాగింగ్ ఘటనలపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ విద్యార్థికి గుండు కొట్టించిన ఘటనపై దామోదర రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారణ జరిపి, తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనీ, అన్ని కాలేజీల్లో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల కోసం పోలీసుశాఖ సహకారం తీసుకోవాలన్నారు. ర్యాగింగ్ వల్ల విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం పడకుండా చూడాలని ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. తమ జూనియర్లతో సీనియర్ స్టూడెంట్స్ ఫ్రెండ్లీగా ఉండాలి తప్పితే, ర్యాగింగ్ పేరిట వారిని భయాందోళనకు గురి చేయొద్దన్నారు.

ఇందిరా మహిళా శక్తి భవనాలకు రూ.110 కోట్లు

ప్రజాశక్తి - హైదరాబాదవ్ బ్యూరో

రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.110 కోట్లు కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి లోకేష్‌కుమార్ కుమార్ జీవో 734 జారీ చేశారు. రాష్ట్రంలోని 22 జిల్లాల్లో ఒక్కో భవనానికి రూ.5 కోట్లతో పంచాయతీ రాజ్, గ్రామీణాబివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వీటిని నిర్మించనున్నారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మార్కెటింగ్, కామన్ వర్క్‌షెడ్, ఉత్పత్తుల ప్రదర్శన, సారాస్ మేళాలు, జీవనోపాధి తదితర కార్యక్రమాల కోసం నిర్మిస్తున్నట్టు సర్కార్ తెలిపింది. నవంబర్ 19న హన్మకొండలో జరిగే ప్రజాపాలన విజయోత్సవ సభలో ఈ భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.

సచివాలయంలో భారీ మార్పులు

- వాస్తు కోసమే అంటూ ప్రచారం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ సచివాలయం ప్రధాన గేట్లతోపాటు రోడ్లలో కీలక మార్పులు చేస్తున్నారు. ఆదివారం తూర్పు వైపు ఉన్న ప్రధాన ద్వారాన్ని పూర్తిగా తొలిగించారు. తూర్పు వైపు లుంబనీ పార్క్ ఎదురుగా ఉన్న ఈ గేటు నుంచే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాకపోకలు సాగించేవారు. ఆ గేటు నుంచి సచివాలయం లోపల ప్రధాన ద్వారం వరకు వాహనాల రాకను కొంతకాలంగా నిలిపివేశారు. అక్కడే తెలంగాణ తల్లి విగ్రహంతోపాటు చుట్టూ లాన్, ఫౌంటెయిన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈశాన్యం వైపు మరో గేటు నిర్మిస్తున్నారు. ఇందుకోసం ఇనుప గ్రిల్స్‌ను తీసేశారు. సచివాలయానికి ప్రస్తుతం నాలుగు వైపులా ప్రధాన గేట్లున్నాయి. నైరుతి, ఈశాన్య గేట్లను కలుపుతూ రోడ్డు నిర్మిస్తున్నారు. వాస్తు కోసమే సచివాలయం గేట్లు, రోడ్లలో మార్పులు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో కోవెలకుంట్ల
OS No. 32/2023

గోనవరం బాల మురళికృష్ణ, వయస్సు 56 సం॥ తండ్రి లేట్ జి. బాలకృష్ణయ్య, హిందూ, అడ్వకేట్, ఇంటి నెం. 10-57, వకీలు బాలకృష్ణ మెమోరియల్ స్ట్రీట్, కోవెలకుంట్ల గ్రామము & మండలం, కర్నూలు జిల్లా ప్రస్తుతం నంద్యాల జిల్లా. .... **వాది**

-Vs-

గోనవరం వెంకటేశ్వర్లు, వయస్సు 84సం॥ తండ్రి లేట్ జి.సి. బాలన్న, హిందూ, రిటైర్డ్ ఎంప్లాయి, ఇంటి నెం. 16-3-188/1, వసంతా నగర్ యస్.టి. మ్యారి స్కూలు దగ్గర, కె.పి. హెచ్.పి. కాలనీ, కూకట్పల్లి, హైదరాబాద్, తెలంగాణ స్టేట్ ప్రతివాది .... **ప్రతివాది**

పై దావా నందు వాది తనకు నీ తాలుకు భూమి రిజిష్టర్ చేయించమని అగ్రిమెంట్ మేరకు దావా దాఖలు చేసియున్నాడు. పై దావాలో నీవు కోర్టు నోటీసులు ముట్టనందున మరియు నీ ఆచూకి తెలియనందున కోర్టు వారు 26-11-2024వ తేదిన మీ సమాదానం కొరకు వాయిదా వేసియుంటున్నారు. ఆ దినం ఉదయం గం॥ 10:00 లకు మీ వకీలు ద్వారా గానీ నీవు గానీ కోర్టుకు హాజరై సమాదానం ఇచ్చుకోవలసి ఉంటుంది. అట్లు తప్పిన యెడల మీ పరోక్షమున కోర్టు వారు ఉత్తర్వులు పాలింతురు.

కోర్టు వారి ఉత్తర్వులతో
సం॥ షేక్ ఖాసీం సాహెబ్
వాది న్యాయవాది, కోవెలకుంట్ల,
సెల్ : 7981551854

వ్యాక్సిన్ వెతలు

- మయోసైటిస్ బారిన భద్రాద్రివాసి
- కదల్లేని బలహీనత.. కండరాల నొప్పులతో అవస్థ
- ఫార్మాకంపెనీలతో కేంద్రం కుమ్మక్కుతోనే మాకు ఈ కష్టాలంటున్న బాధితుడు వెంకటరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కరోనా వ్యాక్సిన్‌లు అక్కడక్కడా వికటించాయనే ఆరోపణలు ఉన్నాయి.. తదనంతరం వీటివల్ల కొన్ని ప్రాణాంతక వ్యాధులు వస్తున్నట్టు.. కొందరు చనిపోయినట్టూ వార్తలు వింటున్నాం. ఈ నేపథ్యంలో భద్రాచలానికి చెందిన కొల్లు వెంకటరెడ్డి అనే రైతు కూడా ఈ వ్యాక్సిన్ కారణంగా 14 నెలలుగా అవస్థ పడుతున్నారు. తీవ్రమైన కండరాల నొప్పులు.. కదల్లేని స్థితి.. కిలో బరువు కూడా ఉండని చిన్న వస్తువును సైతం కదపలేనంతటి బలహీనతకు ఆయన లోనయ్యాడు. మోకాళ్ల నొప్పులు.. కీళ్ల నొప్పులు... కాళ్లూ చేతులు లాగటం.. నీరసం.. అప్పటి వరకు ఆరోగ్యంగా ఉన్న తనకు ఉన్నట్టుండి వచ్చిన రోగమేంటో తెలియని స్థితిలో అతను పడిన బాధలు వర్ణనాతీతం. డాక్టర్లను సంప్రదిస్తే పరీక్షించి ప్లేట్‌లెట్లు పడిపోయాయేమోనని అన్నారు. కానీ రోజురోజుకూ ఆరోగ్య పరిస్థితి మరింత విషమిస్తుండటం.. రక్తకణాలు తగ్గడం.. బరువు కోల్పోవటం.. నీరసం ఆవరించి కదల్లేని స్థితికి చేరడంతో కుటుంబ సభ్యులు సికింద్రాబాద్‌లోని ఓ ప్రముఖ కార్పొరేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

ఠాగూర్ సినిమా చూపించిన కార్పొరేట్ వైద్యులు

ఆ కార్పొరేట్ ఆస్పత్రి వైద్యులు పరీక్షించి.. రూ.30 లక్షల ఖర్చు వస్తుందని, అప్పటికప్పుడు రూ.18 లక్షలు చెల్లిస్తే ట్రీట్‌మెంట్ మొదలు పెడతామని చెప్పారు. ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు ఆ మొత్తం చెల్లించారు. రకరకాల పరీక్షలు చేశారు. ముందు క్యాన్సర్ అన్నారు.. మళ్లీ మరో జబ్బు అంటూ ట్రీట్‌మెంట్ చేశారు. నీరసానికి తోడు నోట్లో కురుపులవడంతో మాట్లాడలేని స్థితిలో ఉన్న బాధితుడు వెంకటరెడ్డిని ఐసీయూలో 23 రోజులపాటు ఉంచారు. కదల్లేని.. మాట్లాడలేక.. చూడటం తప్ప ఏమీ చేయలేని స్థితిలో ఉన్న అతని ఆరోగ్య స్థితిగతుల్లో ఎలాంటి పురోగతీ లేకపోగా 24 కేజీల బరువు తగ్గి మరింత నీరసించాడు. ప్రస్తుతం నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.

పూణే ల్యాబ్‌లో మయోసైటిస్‌గా నిర్ధారణ

నిమ్స్‌కు తరలించాక అక్కడి వైద్యులు మరోసారి పరీక్షలు నిర్వహించారు. కోవిషీల్డ్ వాగ్జిన్ వికటించినట్టు నిర్ధారణకు వచ్చారు. మయోసైటిస్ వచ్చినట్టు చెప్పారు. మెరుగైన పరీక్షల కోసం పూణేకు కూడా బ్లడ్ శాంపిల్ పంపించారు. అక్కడ కూడా అదే ఫలితం రావడంతో 14 నెలలుగా మయోసైటిస్ వ్యాధి చికిత్స చేశారు. రూ.1.50 లక్షల విలువ చేసే ఇంజక్షన్‌లను నెలకు ఒకటి, పరీక్షల రిపోర్టులను బట్టి ఒక్కో నెలలో రెండు, మూడు కూడా ఇస్తూ ట్రీట్‌మెంట్ చేస్తున్నారు. ఇప్పటి వరకూ వెంకటరెడ్డి రూ.70 లక్షల వరకు దీని కోసం ఖర్చు చేశారు.

సినీ నటి సమంత సైతం..

సినీ నటి సమంత కూడా ఇదే వ్యాధితో బాధ పడుతున్నారు. దేశంలోని ప్రతి లక్ష మందిలో 20 మందికి ఈ వ్యాధి సంక్రమిస్తుంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 38 మంది మయోసైటిస్ వ్యాధి బారిన పడినట్టు అధికారికంగా నిర్ధారణైంది. వీరిలో 30 మంది చనిపోగా, మరో 8 మంది వైద్యసేవలు పొందుతూ కోలుకుంటున్నట్టు డాక్టర్లు చెబుతున్నారు. వ్యాక్సిన్ వేయించుకున్న రెండేండ్ల తర్వాత వెంకటరెడ్డిలో ఈ వ్యాధి లక్షణాలు బయటపడ్డాయి.

ఇంటిస్థలం.. భూములు అమ్మి వైద్యం

భద్రాచలంలో తనకున్న ఇంటి స్థలం, భూములు అమ్మడంతో పాటు గోల్డ్ లోన్ తీసుకుని హైదరాబాద్‌లోనే ఉంటూ వెంకటరెడ్డి వైద్యం చేయించుకుంటున్నారు. ఇప్పటికీ రూ.70 లక్షల వరకు ఖర్చు వచ్చింది. ఆస్పత్రికి తరచూ రావడం ఇబ్బందికరంగా మారడంతో కుటుంబసభ్యులతో కలిసి నిమ్స్ ఆస్పత్రికి సమీపంలో లక్డికాపూల్‌లో రోజుకు రూ.1200 చొప్పున కిరాయి చెల్లిస్తూ ఉంటున్నారు. వైద్యుల సలహాలు సూచనలు పాటిస్తూ ట్రీట్‌మెంట్ పొందుతుండటంతో రెండు నెలలుగా ఆరోగ్యంలో కొంత మెరుగుదల వస్తోంది. వెంకటరెడ్డి స్థితిని చూసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. రూ.2.50 లక్షల చొప్పున రూ.5లక్షల ఎల్‌వోసీ ఇచ్చారు. ఆరోగ్యం మెరుగయ్యే వరకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడంతో ఇప్పటికే రెండుసార్లు కోమాలోకి వెళ్లిన తనకు కొండంత ధైర్యం వచ్చిందని బాధితుడు వెంకటరెడ్డి చెప్పారు.



కేంద్రం ఫార్మా కంపెనీలతో కుమ్మక్కైన ఫలితమే..
కొల్లు వెంకటరెడ్డి, మయోసైటిస్ బాధితుడు

కేంద్ర ప్రభుత్వం ఫార్మా కంపెనీలతో కుమ్మక్కై ప్రజల ప్రాణాల మీదకు తెస్తుంది. దాని ఫలితంగానే వ్యాక్సిన్‌లు వికటించి మయోసైటిస్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయి. ప్రజల ప్రాణం కన్నా ప్రభుత్వం ఆదాయం మీదనే దృష్టి సారించింది కాబట్టే కార్పొరేట్ ఆస్పత్రులు విచ్చలవిడిగా దోచుకుంటున్నాయి. కరోనా వ్యాక్సిన్ వికటించటం వల్ల నాకొచ్చిన ఈ జబ్బు వల్ల నాతో పాటు నా భార్యాపిల్లలు ఎంత మానసికక్షోభ అనుభవించామో మాకే తెలుసు. ఇలాంటి ప్రాణాంతక వ్యాధులు నిరుపేదలకు వస్తే చావే శరణ్యమేమో..!. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకోవాలి కానీ కార్పొరేట్ తొత్తులుగా మారవద్దు. నాకు ఇచ్చే రూ.లక్షన్నర ఇంజెక్షన్‌ను సైతం రిలయన్స్ ఫార్మా కంపెనీ రూపొందించేదే. ఇంత ధర వెచ్చించి సామాన్యులు ఎలా ఈ ఇంజెక్షన్‌ను కొనగలరో ప్రభుత్వాలు ఆలోచించాలి.

NOTICE
IN THE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE: M.M.DISTRICT
AT :: MEDCHAL
O.S.No. 5 OF 2024

Between:
Smt. Madhuri Dilip Shahu,
Rep. by her GPA Holder Sri. Subham Sahoo ... Plaintiff
And
Vijay Kumar & others ... Defendants

To,
21. Sistla Ramchandra S/o. S. Prakash,Villa No. 10, Project PrimaParadiso, Mallampet, Dundigal Municipality,Dundigal-Gandimaisamma Mandal,M.M. District.
29.Jobin George Samuel S/o. Late. Mutathu George Samuel,R/o. Villa No. 28, Project Prima Paradiso,Mallampet, Dundigal Municipality, Dundigal Gandimaisamma Mandal,M.M. District.
43.Smt. D. Annapurna W/o. D. Srinivasa Rao,R/o. Villa No. 40, Project PrimaParadiso,Mallampet, Dundigal Municipality, Dundigal-Gandimaisamma Mandal,M.M. District.
44.Anil Kumar Kusuma S/o. Late. Sudarshan Rao,R/o. Villa No.8, Project Prima Paradiso,Mallampet, Dundigal Municipality ,Dundigal-Gandimaisa mma Mandal,M.M. District.
47.The Commissioner, Dundigal Municipality, Dundigal, M.M.District.
49.The Executive Officer, Grampanchayth, Mallampet.
59.Gunda Akhil, S/o. Naveen Kumar,R/o. Villa No. 39, Project Prima Paradiso,Mallampet, Dundigal Municipality, Dundigal-Gandimaisamma Mandal, M.M. District.
75. Venkata Appala Raju Kommoju, S/o. Late. K. Surya Prakasa Rao, R/o. Villa No. 63, Project Prima Paradiso,Mallampet, Dundigal Municipality,Dundigal-Gandimaisamma Mandal, M.M. District.
76.Mehar Sailaja Kommoju, W/o. Venkata Appala Raju Kommoju, R/o. Villa No. 63, Project Prima Paradiso, Mallampet, Dundigal Municipality,Dundigal-Gandimaisamma Mandal, M.M. District.
84. Gottumukkala Subbaraju, S/o. G. Ramakrishna Raju,R/o. Villa No. 4, Project Prima Paradiso,Mallampet, Dundigal Municipality, Dundigal-Gandimaisamma Mandal, M.M. District.
86. Panditi Venkateswara, S/p. P. Jai Chander,R/o. Villa No. 58, Project Prima Paradiso,Mallampet, Dundigal Municipality, Dundigal-Gandim aisamma Mandal, M.M. District.
89. Teki Venkata Kanaka Nageswara Rao, S/o. Late. Teki Surya Narayana,R/o. Villa No. 23, Project Prima Paradiso, Mallampet, Dundigal Municipality,Dundigal-Gandimaisamma Mandal, M.M. District.
90. Teki Satish Kumar, S/o. Late. Teki Surya Narayana, R/o. Villa No. 14, Project Prima Paradiso, Mallampet, Dundigal Municipality, Dundigal-Gandimaisamma Mandal, M.M. District.
91. Teki Lakshmi W/o. Late. Teki Surya Narayana,R/o. Villa No. 23, Project Prima Paradiso, Mallampet, Dundigal Municipality, Dundigal- Gandimaisamma Mandal, M.M. District.
93. Cheenepalle Prasannalaxmi W/o. Cheenepalle Raghunandan, R/o. Villa No. 45, Project Prima Paradiso, Mallampet, Dundigal Municipality,Dundigal-Gandimaisamma Mandal, M.M. District.
94. Hanumanth Rao Shamirpet, S/o. S. Mallaiah, R/o. H.No. 3-47, Mallampet, Dundigal-Gandimaisamma (M), M.M.District.
95. P. Raghavender Goud, S/o. Late. P. Sathaiah Goud, R/o. H.No. 1-48, Mallampet, Dundigal-Gandimaisamma (M), M.M.District.
96.S.K. Jameel S/o. S.K Mohammed, R/o. H.No. 4-90/WS/485, W.S.Colony, Ganesh Nagar, Mallampet, Dundigal-Gandimaisamma (M),M.M.District.
97. Md. Nazeer Hussain S/o. Md. Khader Hussain,R/o. Villa No. 20, Praneeth Pranav Gems, Mallampet village,Dundigal Gandimaisamma (M),M.M.District.
99. M. Rajesh S/o. M. Hanumanth Rao,R/o. Plot Nos. 8 and 9, Flat No. P2, Manasa Paradise, Bachupally, M.M.District.
108. Rajendra Prasad Sahoo, S/o. Late. Gopinath Sahoo,R/o. Flat No. G2, Bhargav Residency, Sri Sai Balaji Enclave, Near Silver Oaks School,Mallampet, Dundigal-Gandimaisamma (M),M.M.District.
109. Smt. Julli Dhir W/o. Rajendra Prasad Sahoo,R/o. Flat No. G2, Bhargav Residency, Sri Sai Balaji Enclave, Near Silver Oaks School, Mallampet, Dundigal-Gandimaisamma (M),M.M.District.
110. Chilukuri Thirupathi Reddy, S/o. Ch. Bhaskar Reddy,R/o. Plot No. 453, Sri Sai Nagar, Potti Sriramulu Telugu University, Nizampet, Bachupally (M), M.M.District.
117. Bethapudi Srinivas S/o. Narayan Murthy, R/o. Plot No.286, Rajiv Gandhi Nagar, Opp. Seetha Institute of Pharmaceutical Science, Bachupally, Hyderabad -500 090.
119. Agam Raju Mudiraj, S/o. Agam Nagaiah, R/o. H.No. 1-64, Bachupally, M.M.District -90.
121. Md. Shakeel Hussain S/o. M. Saheb Hussain, R/o. Plot No. 185, High Rise Villas, KVR Paradise, Bachupally, M.M.District.
128. Kasipuram Ramu Goud, S/o. K. Kumaraswamy,R/o. H.No. 8-5-290, Sai Anurag Colony,Bachupally village and Mandal, M.M.District-90.
135. Golla Krishna S/o. G. Naganna,R/o. H.No. 7-7-38, Flat No. G-1, Jaswanth Residency, Kasani Kousalya Marg, Bachupally, M.M.District 90.
143. Bethapudi Srinivas S/o. Narayana Murthy,R/o. Plot No. 286, Rajiv Gandhi Nagar, Opp. Seetha Institute of Pharmaceutical Sciences, Bachupally, Hyderabad-500 090.
144. P. Raghavender Goud, S/o. Late. P. Sathaiah Goud, R/o. H.No.1-48,Mallampet, Dundigal-Gandimaisamma Mandal,M.M.District.
149. M. Rajesh S/o. M. Hanumanth Rao, R/o. Plot Nos. 8 and 9, Flat No. P2,Manasa Paradise, Bachupally, Hyderabad.
153. SK Ramjani S/o. SK Jilani,R/o. Flat No. 502, Sai Krishna Meadows, KNR Colony, Opp. KNR Park, Nizampet, Bachupally, M.M.District.
157. Sivanagaraju Kari, S/o. Venkata Subba Rao, Partner of M/s. Sri Vasudevaya Infra Projects, R/o. Flat No. 503, Pinnacle Hill Side Apartments, Satyam Heights Colony, Nizampet Road, Bachupally, Hyderabad-90.
168. Tankala Padmavathi W/o. T. Gopi, R/o. Plot No. 1764/1765, Flat No. 304, Sri Sai Dwaraka Apartment, Bachupally, Pragathi Nagar, Nizampet, M.M.District -90.

...Defendants 21,29,43,44,47,49,59,75,76,84,86,89 to 91, 93 to 97, 99, 108, 109, 110, 117, 119, 121, 128, 135, 143, 144, 149, 153, 157, 168.

Please take Notice that my Client Smt. Madhuri Dilip Shahu, W/o. Late. Papalal Sahu @ Devi Singh, Rep. by her GPA Holder Sri. Subham Sahoo has filed the above suit against Vijay Kumar & 175 other Defendants including all of you on file of the Hon'ble II Additional District Judge, M.M.District, at Medchal vide O.S.No. 5/2024 seeking Partition and separate possession of her half share in respect of the Suit Schedule Property i.e, land admeasuring Ac. 5-35 Guntas or 28,435 Sq. yards in Survey Nos. 206, 207, 208, situated at Mallampet village, the then Quthbulapur Mandal, R.R.District, now comes under Dundigal Municipality, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District which is bounded by North:Dry lands in Survey No. 211, 212, 205, 200, South: Neighbors land, East:Dry lands in Survey No. 198 and East:Dry lands in Survey No.209 along with an Interim Application vide I.A.No.106/2024 filed under Order 39 Rule 1 & 2 R/w Section 151 of CPC seeking grant of Ad- Interim Injunction restraining the Defendants from selling or transferring the Suit Schedule Property to third parties pending disposal of the above suit and the same is posted to **26-11-2024** for your appearance. Inspite of this notice if all of you fail to attend before the above mentioned court on **26-11-2024** at 10.30 A.M, all of you will be set ex-party and the Hon'ble Court will be pleased to pass appropriate orders as per the material available on record.

//BY ORDER OF THE COURT//
D. RAJA AMARESH
Advocate
Mulgi No. 14, Maheshwari Chambers, Somajiguda, Hyderabad
Cell: 9346921735

NOTICE
IN THE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE: M.M.DISTRICT
AT :: MEDCHAL
O.S.No. 5 OF 2024

Between:
Smt. Madhuri Dilip Shahu, Rep. by her GPA Holder Sri. Subham Sahoo ... Plaintiff
And
Vijay Kumar & others ... Defendants

To,
100. Ch. Krishna Reddy, S/o. Ch. Raja Reddy, R/o. Flat No. 303, Sri Nilayam, Jaya Nagar Colony,KPHB, Kukatpally, Hyderabad.103.M.S.Hussain S/o. M. Chand Saheb, R/o. Plot No. 25/A, MIE, Haffizpet, Miyapur, Hyderabad -50.
104.M.S.Bibi W/o. M.S. Hussain,R/o. Plot No. 25/A, MIE, Haffizpet, Miyapur, Hyderabad-50.
115. V. Ravinder Reddy, S/o. Vempally Venkat Reddy, R/o. H.No. 18-79, Pragathi Nagar, Ramanthapur, Amberpet, Hyd.
120. P.Sudheer Reddy, S/o. P.Janardhan Reddy, R/o. 4-32-1054, Allwyn Colony, Phase-2, Jalakanya Hotel, Kukatpally, Hyderabad-72.
141. Chakkala Pavani D/o. Chakkala Nageshwar Rao,R/o. G-2,Block-4, Prajay City Apartments, Allwyn Colony, Miyapur, Hyderabad-49.
150. Ch. Krishna Reddy, S/o. Ch. Raja Reddy,R/o. Flat No. 303, Sri Nilayam, Jaya Nagar Colony,KPHB, Kukatpally, Hyd-72.
160. Punnam Laxma Reddy, S/o. P.Mohan Reddy,R/o. 846, Gokul Plots, Ramana Colony, Kukatpally, Hyderabad -72.

... Defendants 100,103,115, 120, 141, 150 & 160.

Please take Notice that my Client Smt. Madhuri Dilip Shahu, W /o. Late. Papalal Sahu @ Devi Singh, Rep. by her GPA Holder Sri. Subham Sahoo has filed the above suit against Vijay Kumar & 175 other Defendants including all of you on file of the Hon'ble II Additional District Judge, M.M.District, at Medchal vide O.S.No. 5/2024 seeking Partition and separate possession of her half share in respect of the Suit Schedule Property i.e, land admeasuring Ac. 5-35 Guntas or 28,435 Sq. yards in Survey Nos. 206, 207, 208, situated at Mallampet village, the then Quthbulapur Mandal, R.R.District, now comes under Dundigal Municipality, Dundigal Gandimaisamma Mandal, Medchal Malkajgiri District which is bounded by North:Dry lands in Survey No. 211, 212, 205, 200, South: Neighbors land, East:Dry lands in Survey No. 198 and East:Dry lands in Survey No.209 along with an Interim Application vide I.A.No.106/2024 filed under Order 39 Rule 1 & 2 R/w Section 151 of CPC seeking grant of Ad- Interim Injunction restraining the Defendants from selling or transferring the Suit Schedule Property to third parties pending disposal of the above suit and the same is posted to **26-11-2024** for your appearance. Inspite of this notice if all of you fail to attend before the above mentioned court on **26-11-2024** at 10.30 A.M, all of you will be set ex party and the Hon'ble Court will be pleased to pass appropriate orders as per the material available on record.

//BY ORDER OF THE COURT//
D. RAJA AMARESH
Advocate
Mulgi No. 14, Maheshwari Chambers, Somajiguda, Hyderabad. Cell: 9346921735

NOTICE
IN THE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE: M.M.DISTRICT
AT :: MEDCHAL
O.S.No. 5 OF 2024

Between:
Smt. Madhuri Dilip Shahu, Rep. by her GPA Holder Sri. Subham Sahoo ... Plaintiff
And
Vijay Kumar & others ... Defendants

To,
106. Abbagoni Shankar S/o. A. Lingaiah,R/o. 7-2, Ogode village, Nakrekal Mandal, Nalgonda District - 508 211.
137. Ponagani Upender, S/o. P. Mallaiah, R/o. H.No. 1-8/A, Posanikunta, Thukkapur, Nalgonda District-508 111.
140. Palle Nagaraju S/o. P. Yadaiah, R/o. H.No. 2-53, Cheriagouraram, Kanagal, Nalgonda Dist.-004.

... Defendants 106, 137, 140.

Please take Notice that my Client Smt. Madhuri Dilip Shahu, W/o. Late. Papalal Sahu @ Devi Singh, Rep. by her GPA Holder Sri. Subham Sahoo has filed the above suit against Vijay Kumar & 175 other Defendants including all of you on file of the Hon'ble II Additional District Judge, M.M.District, at Medchal vide O.S.No. 5/2024 seeking Partition and separate possession of her half share in respect of the Suit Schedule Property i.e, land admeasuring Ac. 5-35 Guntas or 28,435 Sq. yards in Survey Nos. 206, 207, 208, situated at Mallampet village, the then Quthbulapur Mandal, R.R.District, now comes under Dundigal Municipality, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District which is bounded by North:Dry lands in Survey No. 211, 212, 205, 200, South: Neighbors land, East:Dry lands in Survey No. 198 and East:Dry lands in Survey No.209 along with an Interim Application vide I.A.No.106/2024 filed under Order 39 Rule 1 & 2 R/w Section 151 of CPC seeking grant of Ad- Interim Injunction restraining the Defendants from selling or transferring the Suit Schedule Property to third parties pending disposal of the above suit and the same is posted to 26-11-2024 for your appearance. Inspite of this notice if all of you fail to attend before the above mentioned court on 26-11-2024 at 10.30 A.M, all of you will be set ex-party and the Hon'ble Court will be pleased to pass appropriate orders as per the material available on record.

//BY ORDER OF THE COURT//
D. RAJA AMARESH
Advocate
Mulgi No. 14, Maheshwari Chambers, Somajiguda, Hyderabad
Cell: 9346921735

NOTICE
IN THE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE: M.M.DISTRICT
AT :: MEDCHAL
O.S.No. 5 OF 2024

Between:
Smt. Madhuri Dilip Shahu,
Rep. by her GPA Holder Sri. Subham Sahoo ... Plaintiff
And
Vijay Kumar & others ... Defendants

To,
1. Vijay Kumar S/o. Late. Mahavir Prased, R/o. H.No. 14-6-162, Chudi Bazar, Begum Bazar, Hyderabad - 12.
2. Nand Kishore S/o. Late. Mahavir Prased, R/o. H.No. 14-6-162, Chudi Bazar, Begum Bazar, Hyderabad-12.
3. Ravinder S/o. Late. Mahavir Prased,R/o. 14-6-162, Chudi Bazar, Begum Bazar,Hyd-12.
4. Satish S/o. Late. Mahavir Prased, R/o. 14-6-162, Chudi Bazar, Begum Bazar, Hyderabad-12.
5. 5. Smt. Mamatha Shaw, W/o. Santosh,R/o. 14-9-885/889, Jinsi Chowrah, Lower Dhoolpet, Asifnagar, Hyderabad.
13. Smt. Balusu Haarika W/o. B. Rajendra, R/o. E-705, Welkin Park, 1-10-32,Begumpet, Hyderabad.
46. The Hyderabad Metropolitan Development Authority, Rep. By its Commissioner, Swarnajayanthi Complex, Maitrivanam, Ameerpet, Hyd-82.
76. Seven Hills Co-Operative Urban Bank Ltd, Rep. by its Manger or Authorised Officer, 15-9-373/13, Mehboobgunj, Hyd-12.
83. Baluru Harika W/o. Baluru Rajendra, aged about 49 years, Occ: Employee, R/o. E-705, Welkin Park, 1-10-32, Begumpet, Hyd-16.
105. Mohammed Mustafa Khan S/o. Late. Md. Lutfullah Khan, aged about 78 years, Occ: Business, R/o. H.No. 8-2-334/10, Road No. 3, Banjara Hills,Hyd.
145. Smt. Kamalaveda Kumari Pallelapati , W/o. Chandrasekhar Rao Pallelapati,aged about 41 years, Occ: Business, R/o. 13-6-250/3/12/1, Haridas Nagar, Gudimalkapur, Mehdipatnam,Hyderabad-28.
173. Axis Finance Limited, Rep. by its Authorised Officer, having its Branch Office at H.No. 8-2-293/82/A/72, Plot No. 72, First Floor, Road No. 9, Jubilee Hills, Hyderabad -33.

... Defendants 1 to 5, 13, 46,76, 83,105,145 & 173.

Please take Notice that my Client Smt. Madhuri Dilip Shahu, W/o. Late. Papalal Sahu @ Devi Singh, Rep. by her GPA Holder Sri. Subham Sahoo has filed the above suit against Vijay Kumar & 175 other Defendants including all of you on file of the Hon'ble II Additional District Judge, M.M.District, at Medchal vide O.S.No. 5/2024 seeking Partition and separate possession of her half share in respect of the Suit Schedule Property i.e, land admeasuring Ac. 5-35 Guntas or 28,435 Sq. yards in Survey Nos. 206, 207, 208, situated at Mallampet village, the then Quthbulapur Mandal, R.R.District, now comes under Dundigal Municipality, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District which is bounded by North:Dry lands in Survey No. 211, 212, 205, 200, South: Neighbors land, East:Dry lands in Survey No. 198 and East:Dry lands in Survey No.209 along with an Interim Application vide I.A.No.106/2024 filed under Order 39 Rule 1 & 2 R/w Section 151 of CPC seeking grant of Ad- Interim Injunction restraining the Defendants from selling or transferring the Suit Schedule Property to third parties pending disposal of the above suit and the same is posted to **26-11-2024** for your appearance. Inspite of this notice if all of you fail to attend before the above mentioned court on **26-11-2024** at 10.30 A.M, all of you will be set ex-party and the Hon'ble Court will be pleased to pass appropriate orders as per the material available on record.

//BY ORDER OF THE COURT//
D. RAJA AMARESH
Advocate
Mulgi No. 14, Maheshwari Chambers, Somajiguda, Hyderabad
Cell: 9346921735

ముంపు ముప్పు తప్పేదెప్పుడు..?

- కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో తిప్పలు
- పరిసర గ్రామాల్లోని వందల ఎకరాల్లో పంటలు మునక
- హామీలకే పరిమితమవుతున్న కరకట్ట నిర్మాణం
- వర్షాకాలం రాగానే అన్నదాతల ఆందోళన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గతంలో గోదారి జలాలతో సిరులు పండించిన రైతులు.. ఇప్పుడు అవే జలాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా పరిసర గ్రామాల్లో పంట పొలాలు నీట మునగడంతో వేసిన పంటంతా వరద పాలవుతోంది. ఐదేండ్లుగా ఈ పొలాల్లో పంటలు వేయాలంటేనే భయపడాల్సిన పరిస్థితి. ఏటా గోదావరి ఉప్పొంగి ప్రవహించడం.. అప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో నీటి నిల్వ ఉండటంతోపాటు అధికంగా వచ్చే వరద నీరు సమీప గ్రామాల్లో పంట పొలాలను ముంచెత్తుతోంది. దీంతో ఖరీఫ్ పంటలు వేసిన రైతులు ఆదిలోనే నష్టాలు చవిచూడాల్సి వస్తోంది. ఈ సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వం కరకట్ట నిర్మాణం చేపడతామని హామీనిచ్చినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కరకట్ట నిర్మాణానికి నిధులు కేటాయించామని చెబుతున్నా కాగితాలకే పరిమితమవుతోంది. ఫలితంగా అన్నదాతలు నష్టపోవాల్సి వస్తోంది.

రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మేలు జరగడం పక్కన పెడితే.. నష్టం మాత్రం చవిచూడాల్సి వస్తోంది. గోదావరి, ప్రాణహిత నదుల నుంచి వచ్చే నీరు సముద్రంపాలు కాకుండా వాటిని ఒకే దగ్గర నిల్వ చేయాలని గత ప్రభుత్వం భావించింది. తద్వారా లక్షల ఎకరాలకు సాగు నీరందించాలనే ఉద్దేశంతో కాళేశ్వరం వద్ద భారీ ప్రాజెక్టు నిర్మించింది. ఈ ప్రాజెక్టు దిగువన మంచిర్యాల జిల్లాలో అన్నారం, సుందిళ్ల(పార్వతి), ఎల్లంపల్లి బ్యారేజీలను నిర్మించింది. ప్రతి ఏటా ఎగువ నుంచి వచ్చే నీటిని వీటిలో నిల్వ చేస్తోంది. ఐదేండ్ల కిందట ఈ ప్రాజెక్టుతోపాటు బ్యారేజీలు పూర్తికావడంతో నీటిని నిల్వ చేస్తోంది. ఈ ఏడాది మాత్రం ప్రాజెక్టుకు గండి పడిందనే కారణంగా ప్రభుత్వం నీటి నిల్వ చేయలేదు. కానీ నాలుగేండ్లుగా అన్నారం బ్యారేజీ దిగువన ఉన్న జైపూర్ మండలంలోని వేలాల, శివ్వారం గ్రామ పరిసరాల్లోని వందల ఎకరాల భూములు ముంపునకు గురవుతున్నాయి. వేలాలలో సుమారు 100 ఎకరాల వరకు ముంపునకు గురికాగా.. శివ్వారంలో సుమారు 31 ఎకరాల వరకు ముంపునకు గురవుతున్నట్టు అధికారులు గుర్తించారు. ప్రతి ఏటా వరదలు రావడంతో ఈ బ్యారేజీ దిగువన ఉన్న పంట పొలాలు వరద పాలవుతున్నాయి.

పొలాల్లోని వ్యవసాయ పరికరాలు, రసాయనిక ఎరువులు కొట్టుకుపోవడంతోపాటు ఒండ్రు మట్టి కొట్టుకొస్తుండటంతో నేల సారం దెబ్బతింటోందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా ఇదే సమస్య ఎదురవుతుండటం కారణంగా ఆయా గ్రామాల్లోని రైతులు వ్యవసాయం చేయాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.

హామీలకే పరిమితం..!

ప్రతి ఏటా వర్షాకాలం రాగానే ఈ బ్యారేజీ పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతుంటారు. ఎగువ నుంచి వచ్చే నీటితో బ్యారేజీ పూర్తిగా నిండిపోవడంతో దిగువ జలాలు సమీప పంట పొలాల్లోకి వెళ్లడం కారణంగా పంటలు వేసుకోలేని పరిస్థితి ఉంది. ఈ సమస్యపై ఐదేండ్లుగా రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతోపాటు నిరసన తెలిపిన సందర్భాలున్నాయి. దీంతో గత ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి కరకట్ట నిర్మాణం చేపడతామని హామీనిచ్చింది. కానీ కార్యరూపం దాల్చలేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం సైతం కరకట్ట కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించింది. కానీ విడుదల చేసిన దాఖలాలు లేవు. కిందటేడాది వరదల కారణంగా నీట మునిగిన పంటలకు ప్రభుత్వం రూ.10వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించింది.

ముంపుతో పంటలన్నీ నాశనం
రైతు అడెపు లింగయ్య, శివ్వారం

కాళేశ్వరం బ్యాక్ వాటర్ కారణంగా మా గ్రామంలో సుమారు 30 ఎకరాల వరకు ముంపునకు గురవుతోంది. పంటలు వేయగానే వరద రావడంతో నీటిలో మునిగిపోతుంది. నష్ట పరిహారం డబ్బులు మంజూరయ్యాయని చెబుతున్నా చేతికివ్వడం లేదు. వరద నీరు రాకుండా కరకట్ట కడతామని చెబుతున్నా కార్యరూపం దాల్చడం లేదు.

శాశ్వత పరిష్కారం చూపించాలి
రైతు కొటం బాలు, వేలాల

గోదావరికి వరదలు వచ్చిన సమయంలో వందల ఎకరాలు నీట మునిగిపోతున్నాయి. పంటలు నాశనం అవుతుండటంతో ఐదేండ్ల నుంచి గోస పడుతున్నాం. పొలం చదును చేసిన తర్వాత వరదలు రావడం.. పంటలు కొట్టుకుపోవడంతోపాటు ఒండ్రు మట్టి వచ్చి చేరుతోంది. ప్రభుత్వం కరకట్ట నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం చూపించాలి.

వరి సాగుపై బిఆర్ఎస్‌ది తప్పుడు ప్రచారం

- కాళేశ్వరం లేకున్నా రైతులు పంటలు పండించారు
- సిఎం రేవంత్ ట్వీట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాళేశ్వరం వల్లే తెలంగాణలో వరి సాగు పెరిగిందన్న బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైందని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ కుంగి, నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకపోయినా, ఎన్డీఎస్ఏ సూచన మేరకు అన్నారం, సుందిళ్లలో నీటిని నిల్వ చేయకపోయినా, కాళేశ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందని తెలిపారు. ఇది తెలంగాణ రైతుల ఘనత అనీ, వారి శ్రమ, చెమట, కష్టానికి ఫలితం దక్కిందన్నారు. తెలంగాణ రైతు దేశానికే గర్వకారణమనీ, ఈ ఘనత సాధించిన ప్రతి రైతు సోదరుడికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నామని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

కాలం చెల్లిన మందులు

- తప్పుడు ప్రకటనలో మోసం
- డిసిఎ దాడుల్లో బయటపడుతున్న మోసాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సికింద్రాబాద్ సీతాఫల్ మండిలోని గాయత్రి మెడికల్, జనరల్ స్టోర్స్‌పై నిర్వహించిన దాడుల్లో కాలం చెల్లిన మందులను నిల్వ ఉంచినట్టు డ్రగ్ కంట్రోల్ అధికారులు కనుగొన్నారు. వీటితో పాటు అనుమతి లేకుండా అబార్షన్ కిట్లు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. రూ.1.25 లక్షల విలువైన నిల్వలను సీజ్ చేశారు. నమూనాలను పరీక్షలు పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉప్పల్ రామాంతపూర్‌లోని మెడికల్ స్టోర్‌లో కంటి వైద్యానికి పని చేస్తుందంటే అమ్మకానికి పెట్టిన క్లోరోమ్ ఫెనికోల్ పి.డి.కోల్ ఐ ఆయింట్‌మెంట్ (మధ్యప్రదేశ్‌లోని ఇండోరుకు చెందిన ప్యాక్ సుల్స్ దీన్ని తయారు చేస్తున్నది) సీజ్ చేశారు. ఒక రోగాన్ని నయం చేస్తుందని తప్పుడు ప్రకటనలు ఇస్తే డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ (అబ్జెక్షనబుల్ అడ్వర్టైజ్మెంట్) యాక్ట్, 1954, ప్రకారం శిక్షార్హులని డిసిఎ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఇవిలకు బంపర్ ఆఫర్

- పాలసీ ప్రకటించిన రవాణా శాఖ మంత్రి పొన్నం

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

ఎలక్ట్రిక్ వాహనాలకు (ఇవి) పలు ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుంది. ఆదివారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ వివరాలను తెలిపారు. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు. ఫోర్ వీలర్స్, ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాలు, ట్రై గూడ్స్ వాహనాలకు ఎలాంటి ట్యాక్స్‌లు ఉండబోవని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఈ నూతన ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ-2026 డిసెంబర్ 31 వరకు అమల్లో ఉంటుందన్నారు. ఎలక్ట్రిక్ బస్సులు, కార్లు, ఆర్‌టిసి, ప్రయివేటు ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేస్తే వందశాతం పన్ను మినహాయింపులు ఉంటాయని వివరించారు. ఈ మేరకు జిఒ 41 జారీ చేశామన్నారు. ఈ పాలసీ రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుందన్నారు. సోమవారం నుంచే ఈ పాలసీ అమల్లోకి వస్తుందనీ, ఎలక్ట్రిక్ వాహనాలకు ఎలాంటి పరిమితి లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు 3 వేల బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తేవాలని సిఎం నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఇప్పటి వరకు పరిమితి సంఖ్యలోనే ఎలక్ట్రిక్ వాహనాలు వాడుతున్నారనీ, ఈ సంఖ్యను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు ఇవి వాహనాల కొనుగోలుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. 15 ఏండ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేసేందుకు ప్రత్యేక పాలసీ తెచ్చామని గుర్తు చేశారు. పాత వాహనాలను ఆ పాలసీ ద్వారా స్క్రాప్ చేస్తే, ప్రోత్సాహకాలు లభిస్తాయని చెప్పారు.

నర్సిరెడ్డిని మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలి

- టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలతోపాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా మరోసారి గెలిపించాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి కోరారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చిలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని మరోమారు పోటీలో నిలిపామని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వారి పనితీరు బాగుందన్నారు. మండలిలో అనేక అంశాలపై మాట్లాడి సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేశారని తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను పూర్తిగా విద్యారంగ అభివృద్ధికి మాత్రమే ఖర్చు చేసిన ఏకైక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అని చెప్పారు. నిజాయితీగా ఉంటూ, ఎప్పుడూ ఉపాధ్యాయ, విద్యార్థులకు అందుబాటులో ఉండే ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాత్రమేనని తెలిపారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలు, ఉద్యోగోన్నతులు వారి కృషి ఫలితమేనని గుర్తు చేశారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ఉంటూ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ ఆదర్శ ఎమ్మెల్సీగా పని చేశారని అన్నారు. అలాంటి వ్యక్తిని మరోమారు మండలికి పంపించడం అందరి కర్తవ్యమని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు కందుల శ్రీనివాస్, వెంకటేష్, కృష్ణ, చిక్కుడు శ్రీనివాస్, రవీందర్, మర్రెడ్డి, రాము, నీలకంఠం, సుర్జీత్, మోడల్ స్కూల్ బాధ్యులు శ్రీనివాస్, బాల మురళి, సోషల్ వెల్ఫేర్ బాధ్యులు సైదా బాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చావా రవి

'ప్రజాపాలన విజయోత్సవ' సభను విజయవంతం చేయాలి

- 22 జిల్లాల్లో ఇందిరా మహిళా భవన్‌లు
- మంత్రులు కొండా సురేఖ, సీతక్క

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజలు నియంతృత్వ పాలనకు చరమగీతం పలికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకొని డిసెంబర్ 7 నాటికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 19న హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో తలపెట్టిన ప్రజాపాలన విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు మంత్రులు కొండా సురేఖ, సీతక్క పిలుపునిచ్చారు. ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో బహిరంగసభ ఏర్పాట్లను వారు పర్యవేక్షించారు. అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ.. బహిరంగసభ వేదికకు ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంగా నామకరణం చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదింటిని అమలు చేశామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, బడుగు, బలహీన వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఇచ్చే సాయాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపుదల, రూ.2 లక్షల రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని వేల కోట్ల రూపాయాల రుణాలను అందిస్తూ వారి స్వయం సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. వరంగల్ పర్యటనలో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు సీతక్క, సురేఖ

వరి దిగుబడిలో తెలంగాణ రికార్డ్

- 66.77 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వరి దిగుబడిలో తెలంగాణ రికార్డ్ సాధించిందని పౌర సరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. 66.77 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించిందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు గానీ, తెలంగాణా ఏర్పడ్డాక ఇంతటి దిగుబడి మొదటిసారని చెప్పారు. ఇది యావత్ భారత దేశంలోనే వరి దిగుబడి అరుదైన రికార్డుగా నమోదు అయ్యిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మూడు బ్యారేజీలు పనిచేయకపోయినా వరి దిగుబడిలో అపురూపమైన విజయాన్ని సాధించామని వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికీ ఇది రైతు పక్షపాత ప్రభుత్వంగా పని చేస్తున్నదని తెలిపారు. ఈ రికార్డ్‌ను నమోదు చేసిన రాష్ట్ర రైతాంగానికి ప్రత్యేక అభినందనలు, తోడ్పాటునందించిన వ్యవసాయ శాఖా, నీటిపారుదల శాఖాధికారులకు కృతజ్ఞతలు చెప్పారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో ఎఐసిసి పరిశీలకునిగా నియమితులై అక్కడ జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ఉత్తమ్ కుమార్ పాల్గొంటున్నారు. అదే సమయంలో అక్కడ్నుంచే రాష్ట్రంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు, ధాన్యం దిగుబడి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మూడు బ్యారేజ్‌లు పని చేయకపోయినా వరి దిగుబడిలో రికార్డు సాధించడం రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వంతో మమైకమైన రైతాంగం అంకిత భావంతో చేసిన సాగు తోటే ఈ విజయం సాధ్యపడిందని తెలిపారు..

యూనివర్సిటీల్లో ముగిసిన పిజి ప్రవేశాలు

- గణనీయంగా పెరిగిన బాలికల ప్రవేశాలు
- అందరి చూపు ఒయు వైపే
- ఎనిమిది యూనివర్సిటీల్లో సగం సీట్లు ఖాళీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కామన్ పోస్టు గ్రాడ్యుయేషన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీజీఈటీ-2024), అడ్మిషన్స్ ప్రక్రియ ఇటీవలే ముగిసింది. రాష్ట్రంలోని ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలంగాణ విశ్వవిద్యాలయం, పాలమూరు, కాకతీయ, శాతవాహన, చాకలి ఐలమ్మ, మహాత్మాగాంధీ, తెలంగాణ విశ్వవిద్యాలయాల్లో మొత్తం 45 పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు అడ్మిషన్లు నిర్వహించారు. ఈ 8 యూనివర్సిటీల్లో మొత్తం 47,722 సీట్లు ఉండగా వాటిలో 21,170 సీట్లు మాత్రమే ప్రవేశాలు తీసుకున్నారు. మరో 23 వేల పీజీ సీట్లు ఖాళీగా ఉన్నాయి. అడ్మిషన్స్ పొందిన వారిలో 15,712 మంది అమ్మాయిలు, 5,458 మంది అబ్బాయిలు ఉన్నారు. గత ఐదేండ్ల నుంచి పీజీ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడం నుంచి అడ్మిషన్ల వరకు అమ్మాయిలే ముందు వరుసలో ఉన్నారు. ఈ సంఖ్య ప్రతిఏటా పెరుగుతోంది.



20వరకు స్పాట్ అడ్మిషన్స్

పీజీ కోర్సుల్లో భారీగా సీట్లు మిగిలి ఉండటంతో ఈ నెల 20వ తేదీ వరకు మెరిట్ కలిగి ఉన్న విద్యార్థులు అఫ్లియేటెడ్ (ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల్లో) కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్స్ పొందవచ్చని కన్వీనర్ ప్రొఫెసర్ ఐనవోలు పాండు రంగారెడ్డి తెలిపారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు సీట్లు కేటాయించనున్నట్టు చెప్పారు. పూర్తిస్థాయి వివరాల కోసం ఒయు, సీపీజీఈటీ వెబ్‌సైట్లలో చూడాలని కోరారు. ఇలా స్పాట్ అడ్మిషన్స్ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్స్‌ను సంబంధిత కళాశాలల వారు కన్వీనర్‌కు 26వ తేదీవరకు సబ్మిట్ చేయాలని, వాటిని పరిశీలించి సర్టిఫై చేసి అప్రూవల్ ఇవ్వనున్నట్టు తెలిపారు. కాగా,ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సీట్లు పొందటానికి 80శాతం మంది దరఖాస్తు చేసుకోవడం విశేషం.

సీట్లు మిగిలి ఉండటానికి కొన్ని కారణాలు..

కామర్స్, గణితం, ఫిజిక్స్ , కెమిస్ట్రీ, స్టాటిక్స్, ఎంఎస్‌డబ్ల్యూ, ఎకనామిక్స్, తెలుగు, ఇంగ్లీషు, తదితర ప్రధాన కోర్సుల్లో (విభాగాల్లో) అధిక సంఖ్యలో సీట్లు మిగిలి ఉన్నాయి. ప్రవేశ పరీక్షలు రాసిన విద్యార్థుల కంటే సీట్లు ఎక్కువ ఉండటం, డిమాండ్ లేకుండా కొత్త కోర్సులు పెట్టడమే సీట్లు మిగలడానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. అలాగే, విద్యార్థులు కేవలం యూనివర్సిటీల్లో సీట్లు వస్తేనే చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని, ప్రభుత్వ, ప్రయివేట్ కాలేజీల్లో చేరేందుకు ఆసక్తి చూపడం లేదని తెలిసింది. ఉన్నత విద్య కంటే డిగ్రీ పూర్తి కాగానే పలు జాబ్స్ కోసం ప్రిపరేషన్ కావడమూ కారణమే.

పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ

- మాయగాళ్ల మాటలు నమ్మి మోసపోకండి
- నిరుద్యోగులకు మంత్రి రాజనర్సింహ సూచన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వైద్యారోగ్యశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఆ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నిరుద్యోగులకు సూచించారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతున్నదని స్పష్టం చేశారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 11 నెలల్లోనే 7 వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. మరో 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు, 732 ఫార్మసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టులు, 1,284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు, 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 156 ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు, 45 అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎంఎన్‌జే) పోస్టులు, 24 ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భవిష్యత్తులో మరిన్ని పోస్టులకు నోటిఫికేషన్లు వస్తాయని తెలిపారు. విద్యార్హతలు, రాతపరీక్షలు ఇతర నిబంధన ప్రకారం పారదర్శకంగా ఈ పోస్టుల భర్తీ జరుగుతున్నదని చెప్పారు. ఉద్యోగాలు ఇప్పిస్తామనే దళారులుంటే మోసపోకుండా అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు ఇచ్చి, వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు మోసగాళ్ల సమాచారాన్ని అందజేయాలని కోరారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అమీన్‌పూర్‌లో ఉచిత వైద్య శిబిరం

- సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహణ
- మెడిస్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బీరంగూడలో క్యాంప్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సంగారెడ్డి జిల్లాలో నిర్వహించనున్న సిపిఎం రాష్ట్ర 4వ మహాసభ సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని బీరంగూడలో మెడిస్టార్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.రాజయ్య ఈ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందినప్పుడే దేశం ముందుకు పోతుందన్నారు. అనేకమంది ప్రజలు నేటికీ వైద్యం అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, వైద్య ఖర్చులు భరించలేక ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరికీ వైద్యాన్ని అందించే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య శిబిరం నిర్వహించడానికి ముందుకు వచ్చిన మెడిస్టార్ హాస్పిటల్ వారికి అభినందనలు తెలిపారు. అలాగే 2025 జనవరి 25 నుంచి 28వ తేదీ వరకు జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మెడిస్టార్ హాస్పిటల్ డాక్టర్ మాట్లాడుతూ.. తమ హాస్పిటల్‌లో పేద ప్రజల కోసం రూ.10 కన్సల్టేషన్ ఫీజు పెట్టినట్టు చెప్పారు. అనేక టెస్టుల్లో డిస్కౌంట్ కూడా ఇస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతతో అనేక చోట్ల కూడా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, పజలు కూడా ఆదరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పటాన్‌చెరు ఏరియా కార్యదర్శి నాగేశ్వరరావు, నాయకులు జయరాం, వెంకటేశ్వరరావు, ఎన్ శ్రీనివాస్, లోకేష్, రాములు, సురేష్, శ్రీనివాస్, హరినాథ్ హాస్పిటల్ డాక్టర్లు తేజస్వి, వెంకట్, సూపరింటెండెంట్ ఆశ, రాణి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం, నల్లగొండ మెడికల్ విద్యాసంస్థలో ర్యాగింగ్

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని ఖమ్మం, నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ర్యాగింగ్ ఘటనలు తీవ్ర ఆందోళన కల్గిస్తున్నాయనీ, ఆ ఘటనలపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మెడికల్ విద్యలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల పట్ల తోటి విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో వికృతమైన చర్యలు చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ర్యాగింగ్ నిరోధనానికి ప్రభుత్వం, కళాశాలలు, పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో మాత్రమే ఈ ఘటనలు బయటకు వచ్చాయనీ, రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ర్యాగింగ్ జరుగుతున్నట్టు తెలుస్తున్నదని తెలిపారు. ర్యాగింగ్ వ్యతిరేక కమిటీలు కేవలం పేరుకే పరిమితమయ్యాయనీ, దాని నిరోధానికి చర్యలు చేపట్టడం లేదని పేర్కొన్నారు. గతంలో వరంగల్‌లో మెడికో ప్రీతి ఘటన జరిగిందనీ, ఇలాంటి చర్యలు సమాజాభివృద్ధికి నష్టం కలిగిస్తాయని తెలిపారు. మెడికల్ కళాశాలల్లో జిల్లా పోలీసు ప్రధాన అధికారి (ఎస్‌పి స్థాయిలో) పర్యటించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లు, కళాశాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు మధ్య స్నేహపూర్వకంగా ఉండే వాతవరణం.. కళాశాల అధికారులు కల్పించాలనీ, విధిగా యాంటి ర్యాగింగ్ బోర్డులు, నోటిసులు, సమావేశాలు, సదస్సులు నిర్వహించాలని కోరారు.

బిఆర్ఎస్‌కు ప్రొటెక్టర్‌గా బిజెపి

- డిపిఆర్ వచ్చేంతవరకు కూడా ఓపిక పట్టరా?
- టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఆ పార్టీకి చెందిన నేతలు మూసీ నిద్ర పేరిట పెద్ద డ్రామా చేశారని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. మూసీ నిద్ర అంటే ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వాటికి పరిష్కారం చూపించడం, ప్రభుత్వాల దృష్టికి తేవడం అని అన్నారు. కానీ బిజెపి నేతలు మాత్రం ఫోటో షూట్లు...కొత్త బెడ్లు...కొత్త బెడ్‌షీట్లు...దోమలు కుట్టకుండా కాళ్లకు సాక్స్ వేసుకుని నిద్ర చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మూసీ పక్కనగానీ, బఫర్ జోన్లో కూడా నిద్ర చేయలేదన్నారు. మూసీకి ఎక్కడో దూరంగా నిద్ర చేస్తే కాలుష్యం, దుర్గంధం, దోమలు, ఈగలతో ప్రజలు పడుతున్న కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఇంతకు కిషన్‌రెడ్డికి మురుగు వాసన వచ్చిందో, లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ సీఎంగా ఉన్న సమయంలో సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రారంభించి 20 ఏండ్లు అవుతున్నా పూర్తి కాలేదన్నారు. అక్కడి 13 వేల మంది నిర్వాసితులకు పరిహారం కూడా ఇవ్వలేదని విమర్శించారు. సబర్మతికి లేని అభ్యంతరం మూసీకి ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎంపి బలరాం నాయక్, పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. బిఆర్ఎస్‌కు ఎప్పుడు కష్టమొచ్చినా బిజెపి రక్షణ కవచంలా నిలబడుతుందని అన్నారు. అనేక విషయాల్లో ఆ రెండు పార్టీలు పరస్పరం సహకరించుకుంటున్నాయని విమర్శించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు డిపిఆర్ వచ్చేంతవరకు కూడా ఓపిక పట్టరా? అని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ప్రశ్నించారు. మూసీ నిద్ర పేరిట చిలిపి చేష్టలు చేస్తున్నారని అన్నారు. 'చాయ్‌పే చర్చ' కాదు...'మూసీ పే చర్చ' చేయాలని కోరారు. మూడు నెలలపాటు నిద్ర చేస్తే అర్థమవుతుందంటూ సిఎం సూచించారనీ, 12 గంటలు నిద్ర చేస్తే ఏం తెలుస్తుందని ప్రశ్నించారు. అక్కడికెళ్లి కేంద్ర మంత్రి ఏం సాధించారని ప్రశ్నించారు. నిరాశ్రయులకు డబుల్‌బెడ్ రూమ్‌లు ఇస్తామన్నారు. గుజరాత్‌కు గులాములుగా మారి, రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని విమర్శించారు. దక్షిణ భారతదేశం అభివృద్ధి కాకూడదా? అని ఆయన ప్రశ్నించారు. రంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ జిల్లాల గుండా 150 కి.మీ దూరం మూసీ ప్రవహిస్తున్నదని చెప్పారు. మూసీ ప్రక్షాళనపై కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ అవగాహన ఉందనీ, కాబట్టి తాము నిద్ర చేయాల్సిన అవసరం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే మూసీ నిద్ర చేసిన కిషన్‌రెడ్డి ప్రభుత్వానికి మంచి ప్లాన్ ఇవ్వాలని కోరారు. యూపీ సిఎం యోగి ఆదిత్యనాథ్ లాగా కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్ పంపించబోదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతుందంటూ ప్రశ్నించగా.. అది బిఆర్ఎస్, బిజెపి సృష్టిస్తున్న ప్రచారమేనని చెప్పారు.